నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 11-2-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:147 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

యజ్ఞమువలె జరుపవలయు
నజ్ఞానము తొలగజేయు నాదర్శముతో
విజ్ఞానముగల మహిళల
ప్రజ్ఞను వెలుపలకు దీయు పర్వదినంబున్ !!

(ఫిబ్రవరి 11 విజ్ఞాన రంగంలో మహిళల పురోభివృద్ధిని కోరే దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

డిల్లీ పీఠమెక్కి నేడు
దాబు చూపె ఎన్డీయే
స్వయంకృత అపరాధం
చేసుకుంది ఇండియే
ఆప్ కాంగీ ఐక్యతైతే
అదీ జరిగి తీరేదా
అధికారం చెయిజారి
ఆగమయీ పోయేదా

-వేల్పుల నారాయణ
9440433475



అర్చకుడు రంగరాజన్‌పై దాడి.. పరామర్శించిన సీఎం రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 10:మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు.

మరోవైపు.. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు.

అయితే 2022లో రామరాజ్యం పేరుతో సోషల్ మీడియాలో సంస్థను కొవ్వూరి వీర రాఘవ రెడ్డి ప్రారంభించారని చెప్పారు. ఆ క్రమంలో సోషల్ మీడియాలో భగవద్గీత శ్లోకాలతో పాటు హిందువులు.. ఈ సంస్థలో చేరే విధంగా వీడియోలు పోస్టు చేశాడన్నారు. ఈ సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే రూ. 20 వేలు జీతం ఇచ్చే విధంగా ప్రకటనలు చేశాడని తెలిపారు. ఈ నేపథ్యంలో రాఘవ రెడ్డి మాటలు నమ్మి దాదాపు 25 మంది ఈ రామరాజ్యం ఆర్మీలో చేరాం´న్నారు. ఈ జనవరి 24వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తణుకు పట్టణంలో వీళ్ళంతా సమావేశమయ్యారని వివరించారు. ఇక గుంటూరు జిల్లా కోటప్పకొండలో తల రూ. 2 వేలు చెల్లించి యూనిఫాం కుట్టించుకున్నారని తెలిపారు.

అయితే ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం వీరంతా చిలుకూరుకు మూడు వాహనాల్లో వెళ్లి.. రంగరాజన్‌పై దాడి చేశారన్నారు. అయితే వీరంతా ఈ దాడికి పాల్పడే ముందు యాప్రాల్‌లో కలిసి ఫోటోలు దిగారన్నారు. నల్లని దుస్తులు ధరించిన 20 నుంచి 25 మంది రంగరాజన్ నివాసానికి మూడు వాహనాల్లో వచ్చారని చెప్పారు. ఆర్థికంగా సపోర్ట్ చేయడంతోపాటు "రామరాజ్యం ఆర్మీ"లో వ్యక్తులను రిక్రూట్ చేయాలంటూ రంగరాజన్‌ను వారు డిమాండ్ చేశారన్నారు.

అందుకు ఆయన అంగీకరించ లేదన్నారు. దీంతో ఆయనపై దాడి చేశారని.. దీంతో ఫిబ్రవరి 8వ తేదీన తమకు ఫిర్యాదు అందిందని తెలిపారు.

స్థల సేకరణపై పునరాలోచన చేయండి.. హైడ్రాకు అల్లు అర్జున్ మామ వినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 10: సినీ నటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చారు. ఈ క్రమంలో తన ఇంటి స్థలం గురించి నేడు జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్-92లో తమ ప్రాపర్టీన్ విషయంపై పునరాలోచించాలని ప్రజావాణిలో ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా కేబీఆర్ పార్కు వద్ద రోడ్డు విస్తరణలో తన ఇంటి స్థలం సేకరణపై పునరాలోచన చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో తన ప్లాటు ఒకవైపు 20 అడుగులు మరోవైపు 36 అడుగుల భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను కోరారు.

కాగా, కొన్ని నెలల క్రితం కేబీఆర్ పార్కు చుట్టూ జంక్షన్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం రూ. 1100 కోట్లు ఖర్చు చేయాలని అధికారులు ప్లాన్ చేశారు. ఇందులో భాగంగానే రోడ్డు విస్తరణతో పాటుగా పలు కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతం లోని పలువురు సెలబ్రిటీస్ ఇళ్లకు మార్కింగ్ చేశారు అధికారులు.

మహా కుంభమేళాకు రాష్ట్రపతి.. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం హాజరయ్యారు. భద్రతా సిబ్బంది మధ్య ఉదయం త్రివేణి సంగమానికి చేరుకుని పవిత్ర స్నానం ఆచరించారు.

ఉత్తర్ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతి పెద్ద ఆధ్యాత్మిక వండుగ మహాకుంభమేళాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సందర్శించారు. ఆమె రాకను పురస్కరించుకుని త్రివేణి సంగమం వద్ద భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. ప్రయాగ్‌రాజ్ విచ్చేసిన రాష్ట్రపతికి ఉత్తర్ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం భద్రతా సిబ్బంది వెంటరాగా ఫ్లోటింగ్ బోటుపై పర్యటించే సమయంలో వలస పక్షులకు ఆహారం కూడా అందించారు. ఆ తర్వాత త్రివేణి ఘాట్ వద్దకు చేరుకుని పుణ్య స్నానం ఆచరించారు. తర్వాత పూజలు చేశారు.

ప్రయాగ్‌రాజ్‌లో వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్..

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా గతనెల జనవరి 13 న ఆరంభమైంది. ఈ రోజు 29వ రోజు. 144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే కుంభమేళా కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. యూపీ ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం ఇప్పటివరకూ దాదాపు 44 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26న ముగియనున్న మహా కుంభమేళాకు జన ప్రవాహం పెరుగుందే కానీ తగ్గటం లేదు. రద్దీ ఉన్నప్పటికీ తెల్లవారుజామున 3 గంటల నుంచే వేలాది మంది భక్తులు పవిత్ర స్నానమాచరించేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ రోజు కూడా ప్రయాగ్‌రాజ్ చుట్టు పట్ల వందల కిలోమీటర్ల వరకూ ట్రాఫిక్ జామ్ నిలిచిపోయింది. కుంభమేళా ప్రాంగణంలో రద్దీ కారణంగా నిమిషాల్లో వెళ్లగలిగే ప్రాంతాలకు కూడా గంటల సమయం పడుతోంది.

పాతబస్తీలో భారీ అగ్ని ప్రమాదం..

హైదరాబాద్, ఫిబ్రవరి 10: పాతబస్తీలో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో నగరవాసులకు కంటిమీద కునుకులేకుండా పోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతందోనని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చార్మినార్ సమీపంలో దివాన్‌దేవిడిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి అస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు. సుమారు 30కి పైగా బట్టల షాపులకు మంటలు అంటుకున్నాయి. 20 ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. రంజాన్ పండుగా దగ్గర పడుతుండడంతో బట్టల షాపు యజమానులు కొత్త స్టాకును తెచ్చిపెట్టారు? అగ్నిప్రమాదంలో భారీగా నష్టం జరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆస్తి నష్టం భారీగానే జరిగినట్టు ప్రాథమిక అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కుంభమేళాకు సీటు దొరక్క రైలు ఇంజన్‌లోకి ఎక్కేసిన ప్రయాణికులు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: కుంభమేళా సంరంభం అంబరాన్ని అంటింది. దేశం నలుమూలల నుంచి జనాలు కోట్ల సంఖ్యలో యూపీలోని ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటున్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించి ఆధ్యాత్మిక ఆనందం పొందుతున్నారు. ఫిబ్రవరి 26 వరకూ కుంభమేళా జరుగుతుండటంతో మరింత మంది ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లేందుకు క్యూకడుతున్నారు. దీంతో, రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. కుంభమేళాపై క్రేజ్ కారణంగా రవాణా సాధనాలు ముఖ్యంగా రైల్వేపై ఎంత ఒత్తిడి పెరిగిందో తెలిపే వీడియో ఒకటి ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లేందుకు జనాలు ఏకంగా రైలు ఇంజన్‌లోకే ఎక్కిన తీరు చూసి నెటిజన్లు నోరెళ్లబెడుతున్నారు.

వారణాసి కంటోన్మెంట్ స్టేషన్‌లో ఈ ఉదంతం చోటుచేసుకుంది. వీడియోలో కనిపించిన దాని ప్రకారం, రైల్లో సీటు కోసం విఫలయత్నం చేసిన కొందరు ప్రయాణికులు చివరకు రైలు ఇంజన్‌లోకి ఎక్కేశారు. ఏకంగా 20 మంది స్త్రీపురుషులు ఇంజన్‌లోకి ఎక్కడమే కాకుండా లోపలి నుంచి గడియ కూడా పెట్టుకున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 8న తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్ వైపు వెళుతున్న రైలు రెండవ ప్లాట్‌ఫాంపై నిలిచి ఉండగా ఈ ఉదంతం జరిగిందని జాతీయ మీడియా చెబుతోంది.

ఘటనపై వెంటనే అప్రమత్తమైన రైల్వే అధికారులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే పోలీసులను రంగంలోకి దింపారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు రైలు ఇంజన్‌లోని 20 మందికి నచ్చచెప్పి కిందకు దింపి మరో రైల్లో వారి గమ్యస్తానానికి పంపించారట. కాగా, రైలు ఇంజన్‌లో అనేక కీలక వ్యవస్థలు ఉంటాయని, ఇందులోకి ఎక్కడం తప్పని అదికారులు పేర్కొన్నారు. జవనరి 13న కుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇక ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఇప్పటివరకూ 40 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించి పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ సంరంభం ముగిసేసరికి పర్యాటకుల సంఖ్య 50 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. భక్తుల తాకిడీ కారణంగా వారణాసిలోని రైల్వే స్టేషన్లు, దేవాలయాలు, ఘాట్‌లు, ఇతర ఆధ్యాత్మిక స్థలాల్లో రద్దీ పీక్స్‌కు చేరుకుంది.

అర్చకుడు రంగరాజన్‌పై దాడి.. పోలీసుల అదుపులో ఆరుగురు !

హైదరాబాద్, ఫిబ్రవరి 10:చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటన కలకలం రేపింది.

ఇదిలా ఉండగా ఈ ఘటనలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది.

అర్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటనలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు రాజేంద్రనగర్ డీసీపీ తెలిపారు.

వారిలో ఇద్దరు మహిళ కూడా ఉన్నారని వెల్లడించారు. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందిన వారిగా గుర్తించగా వీరిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

మహా కుంభమేళాలో పవిత్ర స్నానం ఆచరించిన ప్రధాని మోదీ..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ మేళాను సందర్శించారు. ప్రయాగ్‌రాజ్ చేరుకున్న తర్వాత మోదీ త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. అందుకు సంబంధించిన వీడియోను ఇక్కడ చూడవచ్చు.

ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజాగా సంగం ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆపై పవిత్ర స్నానం చేశారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ చేతిలో రుద్రాక్ష జపమాల పట్టుకుని మంత్రాలు జపిస్తూ సంగమంలో స్నానం ఆచరించారు. దీనికి ముందు ప్రధాని మోదీ గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర సంగమ స్థలానికి చేరుకోవడానికి సీఎం యోగితో కలిసి పడవలో సంగం ఘాట్‌కు చేరుకున్నారు. మోదీ సంగం ఘాట్‌కు చేరుకున్న వెంటనే, మోదీ మోదీ అంటూ అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

మోదీ ఈరోజు ప్రయాగ్ రాజ్‌లో రెండున్నర గంటలు బస చేస్తారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ఈరోజు బడే హనుమాన్ జీ, అక్షయవత్‌లను కూడా సందర్శించవచ్చని చెబుతున్నారు. స్థానిక నివాసితులు, మహా కుంభమేళాకు వచ్చే భక్తులు ప్రధాన మంత్రి మోదీ రాక పట్ల చాలా ఉత్సాహంగా ఉన్నారు. దీనికి ముందు కూడా ప్రధాని మోదీ 6 సంవత్సరాల క్రితం సంగంలో స్నానం చేశారు. 2019 కుంభమేళాలో ప్రధాని మోదీ పారిశుధ్య కార్మికుల పాదాలను కడిగారు. అదే సమయంలో మహా కుంభమేళా ప్రారంభానికి ముందు, డిసెంబర్ 13న, ప్రధాని మోదీ కూడా ప్రయాగ్‌రాజ్‌కు వచ్చి అనేక పథకాలను ప్రారంభించారు.

హిందూ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 5కు చాలా మతపరమైన ప్రాముఖ్యత ఉంది. ఈ రోజును భీష్మాష్టమి అని కూడా అంటారు. ఈరోజు చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది.

ఆకాశవీధిలో అద్భుతం.. గ్రాండ్‌గా ప్రారంభమైన ఎయిర్ షో



బెంగళూర్,ఫిబ్రవరి 10: ఏరో ఇండియా-2025కు సిలికాన్ సిటీ బెంగళూరు వేదికైంది. ప్రపంచదేశాలు పాల్గొంటున్న ఈ ప్రతిష్టాత్మక ఎయిర్ షో అట్టహాసంగా ప్రారంభం అయింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం యలహంకలోని వైమానిక దళ స్టేషన్‌లో ఈ షోను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రక్షణ రంగం నవీన సాంకేతిక ఆవిష్కరణలతో పాటు దేశ ఆర్థిక సామర్థ్యాన్ని పెంచుతోందని, ఆత్మనిర్భరత, స్వయం సంవృద్ధి, స్వావలంబనకు సంకేతంగా నిలుస్తోందని పేర్కొన్నారు. భారత రక్షణ రంగం ఉత్పాదనపరంగా రూ. 1.27 లక్షల కోట్లు, ఎగుమతుల్లో రూ. 21 వేల కోట్లు దాటిందని వెల్లడించారు. 'ఆసియాలోనే అతిపెద్ద వైమానిక ప్రదర్శనగా నిలిచే ఈ షోకు ఈ దఫా 'రన్ వే ఫర్ బిలియన్ అపార్చునిటీస్' అన్న ఇతివృత్తాన్ని ఎంచుకున్నాం. 90 దేశాల నుంచి 150 కంపెనీలు పాల్గొంటున్నాయి. 900కు ప్రదర్శనలు ఇవ్వనున్నాయి. అమెరికా, రష్యా తదితర దేశాల యుద్ధవిమానాల విన్యాసాలుంటాయి. 30 దేశాల రక్షణ మంత్రులు, ప్రతినిధులు హాజరవుతున్నారు. భారత్ పెవిలియన్‌లో ప్రదర్శించే రక్షణ రంగ ఉత్పత్తులు దేశీయ తయారీ సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తాయి. విద్యార్థుల్లో శాస్త్రీయ, సాంకేతిక, సృజనాత్మక ఆలోచనలను రేకెత్తిస్తాయి. 14, 15 తేదీల్లో సందర్శకులు వీక్షించవచ్చ'ని వివరించారు. హెచ్ఏఎల్ ప్రొడక్షన్ ఫెసిలిటీ యూనిట్‌ను రాజ్‌నాథ్ సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) ఎంకే1ఏ సామర్థ్యాన్ని పరీక్షించారు. మరోపక్క, ఈ ప్రదర్శన కోసం వచ్చిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీలు ఎల్‌సీఏ తేజస్‌పై విహరించారు

కాగా, ఐదు రోజులపాటు జరగనున్న ఈ షో కోసం ఏర్పాట్లన్నీ గ్రాండ్‌గా చేశారు. మొత్తం 42,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 150 విదేశీ కంపెనీలు సహా 900 మంది ఎగ్జిబిటర్లు ఈ షోలో పాల్గొననున్నట్లు రక్షణ శాఖ వెల్లడించింది.

అప్డేటెడ్ టెక్నాలజీతో రష్యా ప్రదర్శనఇండియాస్ బిగ్గెస్ట్ ఎయిర్ షో మొదలైంది. భారతో పాటు ప్రపంచదేశాల యుద్ధవిమానాలు గగనతలంలో సందడి చేస్తున్నాయి. రెండేళ్లకోసారి అత్యంత ప్రతిష్టాత్మక జరిగే ఈ షోకి వేదికైంది బెంగళూరులోని యలహంక. జనవరి 10 నుంచి 14వరకు జరగనుందీ ఎయిర్ షో. 'ది రన్‌వే టు ఎ బిలియన్ అపార్చునిటీస్' అనే థీమ్‌తో జరుగుతుందీ ఎయిర్ షో.

ప్రపంచదేశాల యుద్ధవిమానాలు షోలో పాల్గొంటున్నప్పటికీ అందరి దృష్టి ఇండియా, రష్యా, అమెరికాపైనే ఉంది. అయితే ఈసారి అప్‌డేటెడ్ టెక్నాలజీతో అద్భుత ప్రదర్శన ఇచ్చేందుకు రష్యా ఉవ్విళ్లూరుతోంది. రష్యా రూపొందించిన ఎస్‌యూ-57, అలాగే అమెరికాకు చెందిన ఎఫ్-35 లైట్నింగ్ 2 విమానాలను ఈ షోలో ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు.

ఈ ప్రదర్శనలో 90 వరకు దేశాలు ప్రాతినిధ్యం వహించనున్నట్లు అధికారులు తెలిపారు. భారీ భద్రత ఏర్పాట్లు..కేంద్ర రక్షణశాఖ ఈ ఎయిర్ షోని 1996 నుంచి రెండు సంవత్సరాలకోసారి నిర్వహిస్తూ వస్తోంది. ఇప్పటివరకు 14సార్లు ఎయిర్ షోలు జరగ్గా ఇది 15వ ఎయిర్‌షో. అలాగే ప్రతీసారి బెంగళూరే ఎయిర్‌షోకి అతిథ్యమిస్తూ వస్తోంది.

మరోవైపు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది కేంద్రం. ఎయిర్ షో చూసేందుకు పలురాష్ట్రాల నుంచి బెంగళూరు వస్తుండటంతో భారీ భద్రత ఏర్పాటు చేశారు.

సర్కార్ చేతిలో బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ !

హైదరాబాద్, ఫిబ్రవరి 10:తెలంగాణ ప్రభుత్వానికి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందింది. తెలంగాణలో కులగణన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కమిషన్ చీఫ్ బూసాని వెంకటేశ్వర్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి 700 పేజీల నివేదికను అందజేశారు.

అసెంబ్లీ సెగ్మంట్లు వారిగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని కమిషన్ సూచించినట్లు తెలుస్తోంది. మొత్తం ఆరు సెగ్మంట్లు రూపంలో డెడికేషన్ కమిషన్ ఇచ్చినట్లు సమాచారం. డెడికేటెడ్ కమిషన్ దాదాపు మూడు నెలలు బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. కాగా, డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా గ్రామ వార్డు నుంచి జడ్పీ చైర్మన్ దాకా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ రిజర్వేషన్లను ఖరారు చేయనుంది.

అంతర్జాల వరమే కాదు, శాపం కూడా కావచ్చు !

(11 ఫిబ్రవరి "సురక్షిత అంతర్జాల దినం" సందర్భంగా)

ఆధునిక మానవుడు అంతర్జాల వలయంలో మునిగి తేలుతున్నాడు. స్మార్ట్‌ఫోన్ రాకతో అతి సామాన్యుల ముంగిట్లో కూడా ఇంటర్నెట్ ప్రవేశించింది. మితిమీరిన వాడకంతో ఇంటర్నెట్ దురలవాటు బారిన కూడా యువత, పిల్లలు పడడం చూస్తున్నాం. అంతర్జాల రాకతో విశ్వ విజ్ఞానం మన అరచేతిలో ఇమిడి పోయింది. అంతర్జాలంతో అసంఖ్యాక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దాని పట్ల జాగ్రత్తగా ఉండని యెడల పలు ప్రమాదకర నష్టాలు కూడా మన అనుభవంలోకి వస్తున్నాయి. అంతర్జాలాన్ని వినియోగిస్తున్న నెటిజెన్లు పలు సందర్భాల్లో ప్రతికూల అనుభవాలు, సైబర్ బుల్లీయింగ్, తిట్ల దండకాలు, అక్రమ వినియోగాలు, అసభ్యకర అవమానకర మాటలను వినవలసి వస్తున్న వేళ సురక్షిత ఇంటర్నెట్ పట్ల అవగాహన కల్పించాల్సిన అగత్యం ఏర్పడింది.

అందరం ఏకమై సురక్షితంగా అంతర్జాలాన్ని వాడుకుందాం:

అంతర్జాలం వాడడం తప్పనిసరి అవుతున్న దాని పట్ల కనీస పరిజ్ఞానం, తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరం అవుతున్న వేళ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించుకునే మార్గాలను అవగాహన పరచడానికి 2004 నుంచి ప్రతి ఏట 11 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "సురక్షిత అంతర్జాల దినం" లేదా "సేఫర్ ఇంటర్నెట్ డే"పాటించడం ఆనవాయితీగా మారింది. నేటి సమాజంలో విద్యాలయాలు, కుటుంబాలు, బంధు మిత్రులు, సహచర వర్గాలు, పౌర సమాజాల్లో సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించాలో ప్రజలకు, విద్యార్థులకు తెలుపవలసిన అవసరం వచ్చింది. ఆన్‌లైన్‌లో గౌరవంగా మాట్లాడడం, సత్ప్రవర్తనతో వినియోగించడం, సహానుభూతి ప్రదర్శించడం, హానికరమైన చర్యలకు దూరంగా ఉండడం లాంటివి మనం ఆచరణలో పెట్టాలి. సురక్షిత అంతర్జాల దినం-2025 ఇతివృత్తంగా "అందరు కలిసి సురక్షిత అంతర్జాలాన్ని నిర్మించుకుందాం" అనబడే అంశాన్ని తఈసుకున్నారు.

ప్రధాన ఆన్‌లైన్ మోసాలు:

అంతర్జాల ప్రధాన దుర్వినియోగాల్లో సైబర్ బుల్లీయింగ్, ఫిషింగ్ స్కామ్, డాటా బ్రీచించింగ్, అనధికారిక చొరబాట్లు, మాల్‌వేర్, ఆన్‌లైన్ గ్రూమింగ్, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, ఆన్‌లైన్ ప్రిడేటర్స్, సెక్సిటింగ్, రాన్‌సమ్‌వేర్, సైబర్ క్రైమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు, ఆన్‌లైన్ అప్పుల వేధింపులు, వ్యక్తిగత సమాచారాన్ని దోచేసి వేధించడం లాంటి పలు అంశాల పట్ల తగు జాగ్రత్తగా ఉండడం అనివార్యం అయ్యింది. వీటి పట్ల అవగాహనలేని యెడల పలు చిక్కులను ఎదుర్కోవలసి వస్తుందని తెలుసుకోవాలి.

అంతర్జాల కత్తికి రెండు వైపుల పదను ఉంటుంది. ఇంటర్నెట్ ఓ అద్భుత వరమే కాదు, అజాగ్రత్తగా ఉంటే అదో శాపంగా కూడా మారుతుందని తెలుసు కోవాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకొని ప్రయోజనం ఉండదు. మోసపోయిన తర్వాత దుఃఖించి ప్రయోజనం లేదని, ముందు జాగ్రత్తలు తీసుకుంటూ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వాడడం నేర్చుకొని భద్రంగా అంతర్జాల వలలో ఆనంద తాండవం ఆడుదాం, మోసాలు చేయజూస్తున్న ఆన్‌లైన్ మోసగాండ్లకు ముచ్చెమటలు పట్టిస్తూ వారి భరతం పడదాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ప్రత్యేక పథకం ద్వారా ప్రయాగరాజ్ భక్తులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన రేషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన వినూత్న పథకం ద్వారా మహాకుంభ్ లో పాల్గొంటున్న భక్తులకు అందుబాటు ధరల్లో రేషన్ సామాగ్రిని అందిస్తున్నారు. నాఫెడ్ (జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సంస్థ) గోధుమపిండి, పప్పు ధాన్యాలు, బియ్యం, ఇతర ఆహార దినుసులను సబ్సిడీ ధరల్లో అందిస్తోంది. భక్తులు వాట్సప్ ద్వారా సందేశం, లేదా ఫోన్ కాల్ ద్వారా ఆహార సామాగ్రి కోసం సంప్రదించవచ్చు. పథకం కింద ఇప్పటి వరకూ 1000 మెట్రిక్ టన్నుల ఆహార సామగ్రిని పంపిణీ చేయగా, మహాకుంభ్ నగరం, ప్రయాగరాజ్ లలో 20 మొబైల్ వ్యాన్లు పంపిణీ లో నిమగ్నమయ్యాయి.

మహాకుంభ్ లో పాల్గొంటున్న సాధువులు, కల్పవాసీలు, ఇతర భక్తులకు ఆహార కొరత ఎదురవ కుండా మొబైల్ వ్యాన్ల ద్వారా రేషన్ వస్తువులను చేరవేస్తున్నారు. భక్తులు ఆహారానికి ఎటువంటి ఇబ్బంది పడకుండా చూసేందుకు కేంద్ర సహకార మంత్రిత్వశాఖ ఈ ప్రత్యేక పథకాన్ని ప్రారంభించిందని నాఫెడ్ రాష్ట్ర ప్రధానాధికారి రోహిత్ జైన్ వెల్లడించారు. కుంభ్ లో పాల్గొంటున్న ప్రతి వ్యక్తికీ సమయానికి ఆహారసామాగ్రి అందేలా నాఫెడ్ ఎండీ దీపక్ అగర్వాల్ స్వయంగా పంపిణీని పర్యవేక్షిస్తున్నారు.

మహాకుంభ్ లో పాల్గొంటున్న భక్తులు '72757 81810' అనే నంబర్ కు వాట్సప్ సందేశం పంపడం, లేదా కాల్ చేయడం ద్వారా తమ ఆర్డర్ ను నమోదు చేయవచ్చు. గోధుమపిండి, బియ్యం 10 కిలోల సంచుల ద్వారా, పెసరపప్పు, ఎర్ర పప్పు, శనగపప్పులను కిలో ప్యాకెట్ల ద్వారా సబ్సిడీ ధరల్లో అందిస్తున్నారు. ఆర్డర్లు అందిన వెంటనే ఆయా ఆశ్రమాలకూ, సాధువులకూ మొబైల్ వ్యాన్ల ద్వారా ఆహార సామగ్రిని చేరవేస్తున్నారు. ఇప్పటివరకూ 700

మెట్రిక్ టన్నుల గోధుమ పిండి, 350 మెట్రిక్ టన్నుల పప్పులు (పెసరపప్పు, ఎర్రపప్పు, శనగపప్పు కలిపి), 10 టన్నుల బియ్యాన్నీ పంపిణీ చేశారు. నాఫెడ్ ఉత్పత్తులు, 'భారత్ బ్రాండ్' ధాన్యాలు భక్తుల విశేష ఆదరణను పొందుతున్నాయి.

ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహాకుంభ్ కు హాజరయ్యే లక్షలాది భక్తులకు నాణ్యమైన రేషన్‌ను అందించడమే కాకుండా, ఆహార పంపిణీ ప్రక్రియను సులభతరం చేసింది. మొబైల్ వ్యాన్‌లు, ఆన్-కాల్ సౌకర్యాలు ఈ సేవను మరింత సౌకర్యవంతంగా మార్చాయి. దాంతో మహాకుంభ్ 2025 ప్రతి భక్తునికి చిరస్మరణీయమైన అనుభవంగా మిగిలిపోనుంది.

రంగరాజన్ పై దాడి - ఖండించిన పవన్ కళ్యాణ్

అమరావతి, ఫిబ్రవరి 10:చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి దురదృష్టకర మైన ఘటనగా అభివర్ణించారు ఎపి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్. ఈ దాడిని తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ ద్వారా ఖండించారు

" ఒక వ్యక్తిపై కాదు- ధర్మ పరిరక్షణపై దాడిగా భావించాలి చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు. రంగరాజన్ గారిపై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. దురదృష్టకరమైన ఘటన ఇది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తు న్నాను.

ఈ దాడిని ఒక వ్యక్తి పై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలి. కొన్ని దశాబ్దాలుగా శ్రీ రంగరాజన్ గారు ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు.. పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్ళిన ఒక మూక శ్రీ రంగరాజన్ గారిపై దాడి చేయడం వెనక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలి.

ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి. సనాతన ధర్మ పరిరక్షణ కోసం పలు విలువైన సూచనలను రంగరాజన్ నాకు అందించారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియచేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. ఆయనపై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలాన్నారు పవన్.

గీత కార్మికులకు లక్కీ డిప్ లో మద్యం దుకాణాల కేటాయింపు

కర్నూలు, ఫిబ్రవరి 10: కర్నూలు జిల్లా పరిధిలోని గీత కార్మికులకు రిజర్వేషన్ కల్పించిన 10షాపులకు, జిల్లా కలెక్టర్ అనుమతితో గెజిట్ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించగా, మొత్తం 133 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో దరఖాస్తు రూపంలో 62, ఆన్ లైన్ ద్వారా 73మొత్తం 133 దరఖాస్తులు దాఖలయ్యాయి. వీటిలో 111 గౌడ ఉపకులస్తులు దాఖలు చేశారు.

పై వాటిని జిల్లా ప్రోహిబిషన్, ఎక్సయిజ్ అధికారులు పరిశీలన చేసి సోమవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించి 10షాపులను సక్సెస్ ఫుల్ అప్లికేంట్స్ లను ఎంపిక చేశారు.

ఈకార్యక్రమంలో కర్నూలు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రాజశేఖర్ గౌడ్, రామక్రిష్ణరెడ్డి, జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

-భద్రత దళాలు 31 మంది నక్సలైట్లను హతమార్చడం
-భారత్‌ను నక్సలైట్ల ఉనికి లేకుండా చేయడంలో దక్కిన
-ఒక పెద్ద విజయం: కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా
-ఈ ఆపరేషన్లో పెద్ద ఎత్తున ఆయుధాలను, పేలుడు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకొన్నారు
-నక్సలిజాన్ని రూపుమాపే ప్రయత్నంలో,
-ఇద్దరు సాహసిక జవాన్లను మనం ఇవాళ కోల్పోయాం..
-ఈ వీరులకు దేశ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు: కేంద్ర హోం మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:భద్రత దళాలు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో 31 మంది నక్సలైట్లను హతమార్చారని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అన్నారు. ఇది మన దేశాన్ని నక్సలైట్లే ఉండని దేశంగా మార్చడంలో భద్రత దళాలకు లభించిన ఒక ప్రధాన విజయమని ఆయన అభివర్ణించారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కేంద్ర హోం మంత్రి ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, భారత్‌ను నక్సలైట్లే ఉండని దేశంగా మార్చడంలో ఒక పెద్ద విజయాన్ని భద్రత దళాలు సాధించాయి, ఈ సైనికచర్యలో 31 మంది నక్సలైట్లు మట్టికరిచారు. భద్రత దళాలు ఆయుధాల్ని, పేలుడు సామగ్రిని పెద్ద ఎత్తున స్వాధీనపర్చుకొన్నాయని మంత్రి తెలిపారు.

మానవతకు శత్రువులా ఉన్న నక్సలిజాన్ని రూపుమాపడంలో ఈ రోజు ఇద్దరు సాహసిక సైనికులను మనం కోల్పోయామని కేంద్ర మంత్రి అన్నారు. ఈ వీరులకు దేశ ప్రజలు సదా రుణపడి ఉంటారని ఆయన అన్నారు. అమరులైన జవాన్ల కుటుంబాలకు శ్రీ అమిత్ షా భావోద్వేగ భరిత సంతాపాన్ని వ్యక్తంచేశారు. 2026 మార్చి 31 కల్లా దేశంలో నుంచి నక్సలిజాన్ని పారదోలి, నక్సలిజం కారణంగా దేశంలో మరే పౌరుడు, పౌరురాలు వారి ప్రాణాల్ని పోగొట్టుకోకుండా చూస్తామని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

వినడం నేర్చుకోండి, సరైన శ్వాస అనేది కీలకం:పిఎం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలోని సుందర్ నర్సరీలో 8వ పరీక్షా పే చర్చా (ఖఖఅ) సందర్భంగా విద్యార్థులతో సంభాషించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో ప్రధాన మంత్రి అనధికారిక సంభాషణలో అనేక అంశాలపై చర్చించారు. చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు సాంప్రదాయకంగా వడ్డించే టిల్ (నువ్వులు)తో చేసిన స్వీట్లను ఆయన పంచారు.

న్యూట్రిషన్ అనే అంశంపై, ఐక్యరాజ్యసమితి 2023ని 'అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం'గా ప్రకటించిందని, భారతదేశం నుండి వచ్చిన ప్రతిపాదనపై ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసిందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. సరైన పోషకాహారం అనేక వ్యాధులను నివారిస్తుంది కాబట్టి, పోషకాహారానికి సంబంధించి చాలా అవగాహన కలిగి ఉండాలని భారత ప్రభుత్వం గట్టిగా కోరిందని ఆయన అన్నారు. భారతదేశంలో మిల్లెట్‌లను సూపర్‌ఫుడ్‌గా పిలుస్తున్నారని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. భారతదేశంలో, పంటలు, పండ్లు వంటి చాలా విషయాలు మన వారసత్వంతో ముడిపడి ఉన్నాయని మరియు ప్రతి కొత్త పంట లేదా సీజన్ దేవునికి అంకితం చేయబడిందని మరియు భారతదేశంలోని చాలా ప్రదేశాలలో పండుగలు జరుపుకునే ఉదాహరణను ఉదహరించారు. దేవుడికి ప్రసాదంగా ప్రసాదం పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పిల్లలకు కాలానుగుణంగా లభించే పండ్లు తినాలని శ్రీ మోదీ పిలుపునిచ్చారు.జంక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్, మైదాతో తయారు చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని పిల్లలను ప్రోత్సహించారు. ఆహారాన్ని సరిగ్గా ఎలా తినాలి అనే ప్రాముఖ్యతను స్పృశిస్తూ, ప్రధాన మంత్రి పిల్లలు తమ ఆహారాన్ని మింగడానికి ముందు కనీసం 32 సార్లు నమలాలని ప్రోత్సహించారు. పిల్లలు నీళ్లు తాగినప్పుడల్లా చిన్న చిన్న గుంటలు తాగి దాని రుచిని ఆస్వాదించాలనే చిట్కాలను పిల్లలకు పంచాడు. సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం అనే అంశంపై, రైతులను ఉదాహరణగా చూపుతూ శ్రీ మోదీ, వారు ఉదయం పొలాల్లోకి వెళ్లే ముందు అల్పాహారం చేసి సూర్యాస్తమయానికి ముందే భోజనం పూర్తి చేశారన్నారు. ఇలాంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.

పోషకాహారం మరియు ఆరోగ్యం

వెల్‌నెస్ గురించి చర్చిస్తూ, ఆరోగ్యం లేకుంటే ఆరోగ్యంగా ఉన్నారని అర్థం కాదని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని పిల్లలను ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. శరీరం యొక్క ఫిట్‌నెస్ మరియు వెల్‌నెస్‌ను నిర్ధారించడానికి సరైన నిద్ర చాలా ముఖ్యమని ఆయన అన్నారు. మానవ ఆరోగ్యంలో నిద్ర యొక్క ప్రాముఖ్యతపై అనేక పరిశోధన ప్రాజెక్టులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మానవ శరీరానికి సూర్యరశ్మి యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన శ్రీ మోదీ, ప్రతిరోజూ ఉదయం సూర్యకాంతిలో కొన్ని నిమిషాలు నానబెట్టే అలవాటును పెంపొందించుకోవాలని పిల్లలను ప్రోత్సహించారు. సూర్యోదయం అయిన వెంటనే చెట్టుకింద నిలబడి లోతైన శ్వాసలు తీసుకోవాలని కూడా చెప్పాడు. ఒక వ్యక్తి జీవితంలో పురోగతి సాధించాలంటే, పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, ఏది, ఎప్పుడు, ఎలా మరియు ఎందుకు తింటారు అనేదానిపైనే ఉందని ప్రధాన మంత్రి తెలియజేసారు.

మాస్టరింగ్ ప్రెషర్ అనే అంశంపై, 10 లేదా 12వ తరగతి వంటి పాఠశాల పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించకపోతే జీవితం నాశనం అవుతుందనే ఆలోచనను మన సమాజం ఎలా నాటుకుపోయిందనేది దురదృష్టకరమని ప్రధాని వ్యాఖ్యానించారు. దీంతో పిల్లలపై ఒత్తిడి పెరిగిందన్నారు. క్రికెట్ మ్యాచ్‌లో బంతిపై బ్యాట్స్‌మన్ ఏకాగ్రత గురించి ప్రస్తావిస్తూ, బ్యాట్స్‌మెన్ వంటి బయటి ఒత్తిడిని తప్పించుకుని, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడే చదువుపై మాత్రమే దృష్టి కేంద్రీకరించమని శ్రీ మోదీ పిల్లలను ప్రోత్సహించారు.

మిమ్మల్ని మీరు సవాలు చేసుకోండి

విద్యార్థులు బాగా సన్నద్ధంగా ఉండాలని మరియు ప్రతిసారీ తమను తాము సవాలు చేసుకుంటూ ఉండాలని కోరిన ప్రధాని, చాలా మంది ప్రజలు తమపై తాము పోరాడరని వ్యాఖ్యానించారు. స్వీయ ప్రతిబింబం యొక్క ప్రాముఖ్యత గురించి అతను వ్యాఖ్యానించాడు, వ్యక్తులు తాము ఏమి అవుతారు, సాధించగలరు మరియు ఏ చర్యలు వారికి సంతృప్తిని ఇస్తాయి అని తరచుగా తమను తాము ప్రశ్నించుకోవాలని కోరారు. వార్తాపత్రికలు లేదా టీవీ వంటి రోజువారీ బాహ్య ప్రభావాల ద్వారా ఒకరి దృష్టిని మళ్లించకూడదని, కాలక్రమేణా స్థిరంగా పెంచుకోవాలని ఆయన హైలైట్ చేశారు. చాలా మంది ప్రజలు తమ మనస్సులను దిక్కులేకుండా విచ్చలవిడిగా మారుస్తారని ప్రధాన మంత్రి సూచించారు. వారి నిర్ణయాలలో పనికిమాలినవిగా ఉండకూడదని మరియు సవాళ్లను ఎదుర్కోవటానికి సహాయపడే వాటిపై నిశ్చలతను కనుగొనడానికి వారి మనస్సును ఏర్పరచుకోవాలని ఆయన వారికి సలహా ఇచ్చారు.

ది ఆర్ట్ ఆఫ్ లీడర్‌షిప్

సమర్థవంతమైన నాయకత్వంపై చిట్కాలను పంచుకోమని ఒక విద్యార్థి అడిగినప్పుడు, శ్రీ మోదీ మాట్లాడుతూ, బయటి రూపాన్ని బట్టి నాయకుడిని నిర్వచించలేమని, అయితే ఇతరులకు ఆదర్శంగా నిలిచే వ్యక్తి నాయకుడు అని అన్నారు. దీనిని సాధించడానికి, వ్యక్తులు తమను తాము మార్చుకోవాలని, వారి ప్రవర్తన ఈ మార్పును ప్రతిబింబించాలని ఆయన అన్నారు. "నాయకత్వం విధించబడదు, కానీ మీ చుట్టూ ఉన్నవారు అంగీకరించారు" అని ప్రధాన మంత్రి అన్నారు. ఇతరులకు బోధించడం ఆవోదం పొందదని అతను వ్యాఖ్యానించాడు; ఒకరి ప్రవర్తన అంగీకరించబడుతుంది. పరిశుభ్రతపై ప్రసంగం చేసినా ఆచరించకపోతే నాయకుడిగా ఉండలేరన్న విషయాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. నాయకత్వానికి జట్టుకృషి మరియు సహనం చాలా అవసరమని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. టాన్క్‌లను అప్పగించేటప్పుడు, జట్టు సభ్యులు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం మరియు ఇబ్బందులను అధిగమించడంలో వారికి సహాయం చేయడం వల్ల నాయకత్వంపై విశ్వాసం మరియు విశ్వాసం పెరుగుతుందని అతను నొక్కి చెప్పాడు. ఒక ఫెయిర్‌లో తల్లితండ్రుల చేయి పట్టుకున్న పిల్లల గురించిన చిన్ననాటి కథను పంచుకోవడం ద్వారా ప్రధాన మంత్రి దీనిని వివరించారు. పిల్లల భద్రత మరియు విశ్వాసం యొక్క భావాన్ని నిర్ధారిస్తూ, వారి చేతిని పట్టుకోవడానికి తల్లిదండ్రులను ఇష్టపడతారు. నాయకత్వంలో ఈ విశ్వాసం గణనీయమైన బలమని ఆయన నొక్కి చెప్పారు.

చదువుతో పాటు అభిరుచులను సమతుల్యం చేసుకోవడం అనే అంశంపై, విద్యావేత్తలు విజయానికి ఏకైక మార్గం అని సాధారణ నమ్మకం అయితే, విద్యార్థులు రోబోలు కాదని ప్రధాన మంత్రి పేర్కొన్నారు మరియు సమగ్ర అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్య అనేది కేవలం తదుపరి తరగతికి ఎదగడానికి మాత్రమే కాదని, సమగ్ర వ్యక్తిగత ఎదుగుదలకు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. గతాన్ని ప్రతిబింబిస్తూ, తోటపని వంటి ప్రారంభ పాఠశాలల నుండి పాఠాలు అసంబద్ధంగా అనిపించినా, అవి మొత్తం అభివృద్ధికి ఎలా దోహదపడతాయో హైలైట్ చేశాడు.

ఫ్రాన్స్ మరియు యుఎస్ఏ పర్యటనకు ముందు ప్రధానమంత్రి నిష్క్రమణ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:అధ్యక్షుడు మాక్రాన్ ఆహ్వానం మేరకు, నేను ఫిబ్రవరి 10 నుండి 12 వరకు ఫ్రాన్స్‌ను సందర్శిస్తాను. పారిస్‌లో, ప్రపంచ నాయకులు మరియు గ్లోబల్ టెక్ సీఈఓల సమ్మేళనం అయిన ఎఐ యాక్షన్ సమ్మిట్‌కు సహ-ఛైర్‌గా ఉండటానికి నేను ఎదురుచూస్తున్నాను, ఇక్కడ మేము ఎఐ సాంకేతికతకు సహకార విధానంపై అభిప్రాయాలను పరస్పరం, సురక్షితమైన మరియు నమ్మదగిన రీతిలో ఆవిష్కరణ మరియు పెద్ద ప్రజా ప్రయోజనాల కోసం పరస్పరం మార్పిడి చేస్తాము.

నా పర్యటనలోని ద్వైపాక్షిక విభాగం నా స్నేహితుడు అధ్యక్షుడు మాక్రాన్‌తో కలిసి భారతదేశం-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం 2047 హోరిజన్ రోడ్‌మ్యాప్‌లో పురోగతిని సమీక్షించే అవకాశాన్ని అందిస్తుంది. మేము ఫ్రాన్స్‌లో మొదటి భారతీయ కాన్సులేట్‌ను ప్రారంభించేందుకు చారిత్రాత్మక ఫ్రెంచ్ నగరమైన మార్సెయిలీకి కూడా వెళతాము మరియు అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్ ప్రాజెక్ట్‌ను కూడా సందర్శిస్తాము, దీనిలో భారతదేశం ఫ్రాన్స్‌తో సహా భాగస్వామ్య దేశాల కన్సార్టియంలో సభ్యదేశంగా ఉంది, ప్రపంచ ప్రయోజనాల కోసం శక్తిని వినియోగించుకోండి. మొదటి మరియు రెండవ ప్రపంచ యుద్ధాలలో మజార్క్యస్ యుద్ధ శ్మశానవాటికలో తమ ప్రాణాలను అర్పించిన భారతీయ సైనికులకు కూడా నేను నివాళులర్పిస్తాను.

నేడు యునాని దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఇంటిగ్రేటివ్ హెల్త్ సొల్యూషన్స్‌పై అంతర్జాతీయ సదస్సును ప్రారంభించనున్న భారత రాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:భారత రాష్ట్రపతి, శ్రీమతి. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రేపు యునాని దినోత్సవం సందర్భంగా రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ద్రౌపది ముర్ము ప్రారంభించనున్నారు. డా. జితేంద్ర సింగ్, రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత), సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఉ భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ మరియు రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత), ఆయుష్ మంత్రిత్వ శాఖ ఉ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రతాప్రా జాదవ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

ప్రముఖ యునాని వైద్యుడు, విద్యావేత్త మరియు స్వాతంత్ర్య సమరయోధుడు హకీమ్ అజ్మల్ ఖాన్ జన్మదినాన్ని జరుపుకునే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదీని యునాని దినోత్సవంగా జరుపుకుంటారు. సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యునాని మెడిసిన్ (అఖీఐఒ), భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రధాన పరిశోధన మండలి, ఫిబ్రవరి 11-12, 2025 నుండి న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో "ఇంటిగ్రేటివ్ హెల్త్ సొల్యూషన్స్ కోసం యునాని మెడిసిన్ ఇన్నోవేషన్స్ - ఎ వే ఫార్వర్డ్" అనే అంశంపై విశిష్ట అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తోంది.

యునాని వైద్య విధానం వృద్ధిని మరియు ప్రధాన స్రవంతి ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వ్యవస్థల ఏకీకరణపై ప్రభుత్వం దృష్టిని ఎత్తిచూపుతూ, కేంద్ర సహాయ మంత్రి, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఇండిపెండెంట్ ఛార్జ్ శ్రీ ప్రతాప్రావ్ జాదవ్, "గ్లోబల్ హెల్త్‌కేర్ ఫ్రేమ్‌వర్క్‌లో యునాని ఔషధం పెరుగుతున్న ఏకీకరణను చూసేందుకు నేను గర్విస్తున్నాను. ఆధునిక ఆరోగ్య సవాళ్లను పరిష్కరిస్తూనే మన సాంప్రదాయ పద్ధతులను గౌరవించే ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలు యునాని వైద్యం యొక్క అభివృద్ధికి కట్టుబడి ఉంది, ఇది ప్రజా సంక్షేమానికి మరియు ప్రపంచ సమాజం యొక్క మొత్తం ఆరోగ్యానికి అర్థవంతంగా దోహదపడుతుందని నిర్ధారిస్తుంది.

ఆయుష్ వ్యవస్థల్లో శాస్త్రీయ పరిశోధన కార్యకలాపాలను పెంపొందించడంపై ప్రభుత్వ దృష్టిని నొక్కి చెబుతూ, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా మాట్లాడుతూ, "ఆయుష్ రంగంలో పరిశోధనా కేంద్రాల ఏర్పాటు, ప్రధాన ఆరోగ్య విధానాలలో ఆయుష్‌ను చేర్చడం మరియు సాంప్రదాయ వ్యవస్థలను విస్తృత ఆరోగ్య ఫ్రేమ్‌వర్క్‌లో చేర్చడం మన సాంస్కృతిక మరియు ప్రోత్సాహాన్ని కాపాడుకోవడంలో భారతదేశం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ అంతర్జాతీయ సమావేశం యునాని మెడిసిన్‌లో తాజా పురోగతులను మరియు సంపూర్ణ ఆరోగ్య వ్యవస్థలలో వాటి ప్రయోజనాన్ని హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

అంతర్జాతీయ సమావేశం ప్రపంచ ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించడంలో యునాని మెడిసిన్ యొక్క కీలక పాత్రను హైలైట్ చేసే లక్ష్యంతో సంభాషణ, సహకారం మరియు జ్ఞాన మార్పిడి కోసం డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది. కాన్ఫరెన్స్ యొక్క ముఖ్య లక్ష్యాలు ఇన్‌క్లూడ్-ఫోస్టరింగ్ ఇన్నోవేషన్: సమగ్ర ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల కోసం యునాని వైద్యంలో కొత్త సరిహద్దులను అన్వేషించడం; గ్లోబల్ సహకారం: సాంప్రదాయ మరియు సమగ్ర వైద్యంలో జాతీయ మరియు అంతర్జాతీయ నిపుణుల మధ్య జ్ఞాన-భాగస్వామ్యాన్ని సులభతరం చేయడం; ప్రదర్శన విజయాలు: CCRUM ద్వారా యునాని వైద్యంలో తాజా పరిశోధన మరియు పురోగతులను హైలైట్ చేయడం.

తిరుమల శ్రీవారికి భారీ విరాళం..

తిరుపతి, ఫిబ్రవరి 10:తిరుమల శ్రీవారికి భారీ విరాళం అదింది. విశాఖపట్నంలోని హెచ్‌పీసీఎల్ కంపెనీలో పనిచేస్తున్న పీఎన్ రవికుమార్ దంపతులు ఆదివారం టీటీడీకి చెందిన శ్రీ ఎస్‌వీ సర్వ శ్రేయస్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందజేశారు.

ఈ మేరకు తిరుమల టీటీడీ అడిషనల్ ఈ

దేశంలో అవధులు దాటిన రాజ్యహింస.. ప్రొ.హరగోపాల్

కర్నూల్ , ఫిబ్రవరి 10: దేశంలో నలుమూలలా ఫాసిజం విస్తరించిందని, తద్వారా రాజ్యహింస అవధులు దాటిందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. కర్నూలు నగరంలో నిర్వహించిన విరసం సాహిత్య పాఠశాల బహిరంగ సభకు ఆయన ప్రధాన వక్తగా హాజరయ్యారు. రచయితల దృక్పథంలో మార్పురావడం కాదని, ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. భారతీయ సమాజంలో అంబేద్కర్ తర్వాత గొప్ప మేధస్సు కలిగిన వ్యక్తిగా వరవరరావ్ కనపడతాడని, సాహిత్యంలో ప్రధాన భూమిక పోషించి ఉంటే ఆయనకు జ్ఞానపీఠ పురస్కారం వచ్చేదన్నారు. విప్లవోద్యమం నిర్మించేవారు ఎవరు అన్నప్పుడు విలువలకు, నిజాయితీ, త్యాగాలు చేసి ఆచరణలో చూపేవార న్నారు. దీనికి ఉదాహరణగా సాయిబాబాని పేర్కొనవచ్చన్నారు. గ్రామస్సి తర్వాత అంత గొప్ప మేధస్సు కలిగిన వ్యక్తి భారతీయ సమాజంలో ఎవరైనా ఉన్నారంటే ఆయన సాయిబాబా మాత్రమేనన్నారు. గ్రాంసీ జీవితానికి సాయిబాబా జీవితానికి సారూప్యత ఉందన్నారు. అందుకే సాయిబాబా పట్ల డాక్టర్స్ కు, న్యాయమూర్తులకు, గవర్నర్లకు సానుభూతి ఉండేదన్నారు. రచయితలు సామాన్య జనానికి సాహిత్యం తీసుకెళ్లడంలో మనం వెనకబడ్డామని అర్థమవుతుందన్నారు. మన భాషలో మార్పు రావాలన్నారు. ఫాసిజం, రాజ్య హింస తీవ్రమవుతున్న సందర్భంలో మన పాత్ర ఏమిటో నిర్ధారించుకోవాలన్నారు. గుజరాత్ నమూనా ఎంత దుర్మార్గమైనదో మనందరికీ తెలుసని, అటువంటి నమూనాన్ని దేశమంతా రుద్దుతామనడం దుర్మార్గానికి సంకేతమన్నారు. పెట్టుబడిదారులు - రాజ్యం ఏకమైందన్నారు. ఒక అమానవీయ భావజాలం ఏర్పడిందన్నారు. ఉద్యమంలో ఉంటే విప్లవం మీద విప్లవోద్యమాల మీద విశ్వాసం విపరీతంగా ఉంటుందన్నారు. కుంభమేళాలో వేలమంది చనిపోతే దేనికి నిదర్శనమని, సంస్కృతిని సీరియస్ గా తీసుకోలేదన్నారు. ప్రజా సంస్కృతి రాజకీయ ఆర్థిక కోణాల్లో చూస్తామని, వాళ్ళు సంస్కృతికి కొత్త అర్థం చెప్తున్నారన్నారు. కుంభమేళాలో 40కోట్ల మంది మునిగితే దేశం ఎందుకు విముక్తి అవ్వలేదన్నారు. అభివృద్ధి చెందుతుంటే మనం ఎడ్లండ్కెనడ్లలో విఫలమయ్యామన్నారు. గాంధీని చంపడం వల్లనే అధికారానికి కాస్త ఆలస్యంగా వచ్చారని, లేకుంటే వారు 30ఏళ్ల క్రితమే వచ్చేవారన్నారు. మనం మన పాత్ర ఏమిటని నిర్దేశించుకోవాలన్నారు. మేధావులు జ్ఞానాన్ని భాషగా మార్చాలన్నారు. పాటను పాడటం వేరు, సృష్టించడం వేరన్నారు. ఇటీవల కాలంలో రచయితలు ప్రజలకు దగ్గర అయ్యే సాహిత్యాన్ని సృష్టిస్తున్నారని, ఇది ఆశాజనకంగా భావిస్తున్నానన్నారు. బహిరంగ సభకు నాగేశ్వరా చారి అధ్యక్షత వహించారు.

ఈ సభల్లో దాదాపు 27 పుస్తకాలు ఆవిష్కరించారు. తెలుగు సాహిత్యంలో వెలుగునీడలు అన్న అంశంపై వరలక్ష్మి అధ్యక్షత వహించగా విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ మాట్లాడారు. మధ్యాహ్నం విప్లవోద్యమంపై ఫాసిస్ట్ యుద్ధం ? బుద్ధి జీవుల పాత్ర అంశంపై సాగర్ అధ్యక్షత వహించగా, పాణి మాట్లాడుతూ.. ప్రజల గుండెలపై కార్పొరేట్ మొక్కలను నాటుతున్నారని, రాజ్యాంగం పరువు తీస్తున్నారన్నారు. వనరులను దోచుకోవడమే లక్ష్యంగా రాజ్యం కొనసాగుతుందన్నారు. మతోన్మాదం రెచ్చగొట్టి హిందువులను ఐక్యం చేస్తూ వ్యూహాత్మక ఎత్తుగడలకు పాల్పడుతున్నారని, ఇది ఫాసిజం దుర్మార్గానికి సంకేతమన్నారు. వీటన్నింటికీ వెన్నుముక్క కార్పొరేట్ హిందుత్వ శక్తుల ప్రభావమన్నారు. తలారి స్వభావం కార్పొరేట్ నైజమని అన్నారు.

మత కార్యక్రమాల్లో కార్పొరేట్ శక్తులు ఉన్నాయని, కార్పొరేట్ హిందుత్వ భావజాలం అభివృద్ధి అయిందని సంస్కృతి భావజాలం మీదనే హిందుత్వం భావజాలం ఆధారపడి ఉందన్నారు. కార్పొరేట్లే బీజేపీని అధికారంలోకి తెచ్చారని, అందుకే నవో కార్పొరేట్ల స్నేహితుడయ్యాడన్నారు. వికసిత భారత్ ఇదేనా అని ప్రశ్నించారు. ఈ రెండు రోజుల సభల్లో నాయకుల అరసవిల్లి కృష్ణ, రివేరా, శశికళ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన విరసం ప్రతినిధులు హాజరయ్యారు. సభలో ప్రగతిశీల కవిత్వాన్ని కవులు చదివి వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ప్రదర్శన చేశారు. సభలో కర్నూలుకు చెందిన కవులు మారుతి పౌరోహితం, ఎస్ డి వి అజీజ్, వెంకటేష్, ఏవీ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

భారతదేశపు బొగ్గు విజృంభణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ప్రపంచ వ్యాప్తంగా ఐదవ-అతిపెద్ద భౌగోళిక బొగ్గు నిల్వలు మరియు రెండవ-అతిపెద్ద వినియోగదారుగా, బొగ్గు ఒక అనివార్యమైన శక్తి వనరుగా కొనసాగుతోంది, జాతీయ శక్తి మిశ్రమంలో 55%కి దోహదం చేస్తుంది. గత దశాబ్దంలో, థర్మల్ పవర్, ప్రధానంగా బొగ్గు ద్వారా ఇంధనంగా, స్థిరంగా మన మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 74% కంటే ఎక్కువగా ఉంది. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో మెచ్చుకోదగిన పురోగతి ఉన్నప్పటికీ, విద్యుత్ డిమాండ్‌లో పూర్తి పెరుగుదల థర్మల్ పవర్‌పై నిరంతర ఆధారపడటం అవసరం, అంచనాలతో 2030 నాటికి దాని వాటా 55% మరియు 2047 నాటికి 27% ఉంటుంది. ఇది సమగ్ర అధ్యయనాల ద్వారా అంచనా వేయబడింది మరియు 2030లో బొగ్గు డిమాండ్ 2030కి చేరుకుంటుందని అంచనా. 2047 నాటికి 1755

డిసెంబర్ 2024లో బొగ్గు రంగం వృద్ధి

ఎనిమిది ప్రధాన పరిశ్రమల సూచీ (ఎఐఎ) ప్రకారం, బొగ్గు రంగం డిసెంబర్ 2024లో అత్యధికంగా 5.3% వృద్ధిని నమోదు చేసింది, డిసెంబర్ 2023లో 204.3 పాయింట్లతో పోలిస్తే 215.1 పాయింట్లకు చేరుకుంది. ఏప్రిల్-డిసెంబర్ 2024లో, బొగ్గు పరిశ్రమ సూచీ మునుపటి సంవత్సరంలో 176 పాయింట్ల నుండి 176 పాయింట్లకు పెరిగింది. 6.2% వృద్ధి-అన్ని ప్రధాన పరిశ్రమలలో అత్యధికం.

ఎనిమిది ప్రధాన పరిశ్రమల కంబైన్డ్ ఇండెక్స్ డిసెంబరు 2024లో మునుపటి సంవత్సరంతో పోల్చితే మొత్తం 4.0% వృద్ధిని చూపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలంలో ఏప్రిల్-డిసెంబర్ 2024 సూచిక 4.2% పెరిగింది, ఇది పారిశ్రామిక విస్తరణకు బొగ్గు యొక్క గణనీయమైన సహకారాన్ని నొక్కి చెప్పింది. అదనంగా, బొగ్గు రంగం భారతీయ రైల్వేలకు సరకు రవాణా ఆదాయంలో 50% వాటాను కలిగి ఉంది మరియు దాదాపు 4.78 లక్షల మంది వ్యక్తులకు ప్రత్యక్ష ఉపాధిని అందిస్తుంది.

భారతదేశం యొక్క బొగ్గు ఉత్పత్తి ఈజ 2023-24లో ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి 997.82 మిలియన్ టన్నుల (ఓ)కి చేరుకుంది, ఇది ఈజ 2014-15లో 609.18 నుండి గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది, గత దశాబ్దంలో 5.64% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు 2023-24లో మాత్ర మే, మునుపటి సంవత్సరంతో పోలిస్తే ఉత్పత్తి 11.71% పెరిగింది. కోల్ ఇండియా లిమిటెడ్ ప్రబలమైన ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది, అయితే ాఅఅఒ మరియు ఇతరులు/క్యాప్టివ్ మూలాలు కూడా ముఖ్యంగా గత మూడు సంవత్సరాలలో స్థిరమైన వృద్ధిని కనబరిచాయి.

రాష్ట్ర ప్రభుత్వాలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాయల్టీ, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ విరాళాలు మరియు రాష్ట్ర ఊ వసూళ్ల మొత్తం ?31,281.7 కోట్లతో బొగ్గు ఆదాయాల నుండి గణనీయం గా ప్రయోజనం పొందుతాయి.

ధర్మరక్షకులపై దాడులా..ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్

చిలుకూరు, ఫిబ్రవరి 10: చిలుకూరు ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడిని ఖండించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ను నేడు పరామర్శించారు దాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ధర్మరక్షకులపై దాడులు చేస్తారు..రాజ్యాంగ రక్షకులు చూస్తూ కూర్చుంటారు" అంటూ కామెంట్స్ చేశారు కేటీఆర్. దాడికి సంబంధించిన వీడియోలు ఉన్నా కూడా.. హోం మంత్రి ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనపై హిందూ ధర్మ పరిరక్షకులు ఒక్క మాట కూడా మాట్లాడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ లో శాంతి, భద్రతలు పరిరక్షించడం లో రేవంత్ సర్కార్ వైఫల్యం చెందిందని ఫైర్ అయ్యారు.

ఇది ఇలా ఉంటే రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన కలకలం రేపుతోంది. రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు చెందిన 20 మంది దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కొంతమంది వ్యక్తులు కోరారని..అందుకు రంగరాజన్ నిరాకరించడంతో తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని ఆయన తండ్రి సౌందర్ రాజన్ తెలిపారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దాడి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 7 తేదీన దాడి ఘటన జరిగినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే రెండు రోజుల తర్వాత విషయం బయటపడ్డం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో దర్యాప్తు ముమ్మరం చేశారు పోలీసులు. ఘటనలో 22 మందిపై కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు..17 మంది నిందితులను గుర్తించారు. ప్రధాన నిందితుడు రాఘవరెడ్డిని ఇప్పటికే రిమాండ్‌కు తరలించిన పోలీసులు. పరారీలో ఉన్న నిందితుల కోసం నాలుగు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు..

లాజిస్టిక్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో సహకారాన్ని పెంచుకోవడానికి సంతకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్యాన్ని ప్రోత్సహించే విభాగం , భారత ప్రభుత్వం మరియు కొరియా ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌స్టిట్యూట్ , రిపబ్లిక్ ఆఫ్ కొరియా మధ్య లాజిస్టిక్స్ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో సహకారంపై అవగాహన ఒప్పందం ఈరోజు సెజోంగ్ నేషనల్ రీసెర్చ్ కాంప్లెక్స్‌లో సంతకం చేయబడింది. అమిత్ కుమార్, రిపబ్లిక్ ఆఫ్ కొరియాలో భారత రాయబారి.

ఈ ఎమ్ఒయు లాజిస్టిక్స్ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో సహకారాన్ని మెరుగుపరుస్తుంది, భారతదేశం యొక్క ప్రతిష్ఠాత్మకమైన మౌలిక సదుపాయాల కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఖూఎ యొక్క నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటుంది. చొరవను ముందుకు తీసుకెళ్లేందుకు ఉమ్మడి కార్యవర్గ సమావేశాలు నిర్వహించనున్నారు.

ఇంకా, లాజిస్టిక్స్ విభాగం, ఆఖఎఐ మరియు ఖూఎ మధ్య జ్ఞాన మార్పిడి మరియు సంస్థాగత సహకారం కోసం ఎమ్ఒయు ఒక సమగ్ర యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇది ప్రతిష్ఠాత్మక కార్యక్రమం - పిఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు మరియు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్‌ల అభివృద్ధికి సహాయపడుతుంది.

జ్ఞాన మార్పిడి, శిక్షణ మరియు సాంకేతిక సహాయం ద్వారా లాజిస్టిక్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో నైపుణ్యాన్ని పెంపొందించే పరిశోధన-ఆధారిత ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేయడం ఈ సహకారం యొక్క ముఖ్య ప్రయోజనాలు. ఇది మాస్టర్ ప్లానింగ్, టెక్నాలజీ అడాప్షన్ మరియు ఇన్నోవేషన్ వంటి రంగాలలో క్రాస్ లెర్నింగ్‌ను కూడా ప్రోత్సహిస్తుంది. అదనంగా, ఈ భాగస్వామ్యం ప్రధానమంత్రి గతిశక్తి చొరవ కింద సాధించిన విజయాలను హైలైట్ చేస్తుంది మరియు ప్రపంచ వేదికపై GIS డేటా ఆధారిత సాంకేతికతను ప్రోత్సహిస్తుంది.

ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం మరియు లాజిస్టిక్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ రంగంలో ఆవిష్కరణలను పెంపొందించడం కోసం ఇది ఒక ముఖ్యమైన దశగా గుర్తించబడుతుంది.

బెంగుళూరులో ఏరో ఇండియా 2025లో భారతదేశం, iDEX & కర్ణాటక పెవిలియన్‌లను ప్రారంభించిన రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఫిబ్రవరి 10, 2025న కర్ణాటకలోని బెంగళూరులో ఏరో ఇండియా 2025లో భారతదేశం, iDEX మరియు కర్ణాటక పెవిలియన్‌లను ప్రారంభించారు. అత్యాధునిక ఉత్పత్తులు మరియు సాంకేతికతలతో దేశీయ రక్షణ పరిశ్రమల రూపకల్పన, అభివృద్ధి, ఆవిష్కరణ మరియు తయారీ సామర్థ్యాలను ఇండియా పెవిలియన్ ప్రదర్శిస్తోంది. ఇది మూడు సేవలు మరియు అంతరిక్ష రంగం మరియు ప్రపంచ అంతరిక్ష మరియు రక్షణ శక్తి కేంద్రంగా మారే దిశగా భారతదేశం యొక్క ప్రయాణానికి మధ్య సమ్మేళనాన్ని అందించే 'ఫ్లైట్ ఆఫ్ సెల్ఫ్-రిలయన్స్'ని సూచిస్తుంది. ప్రారంభోత్సవం అనంతరం రక్షా మంత్రి పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించి కంపెనీల ప్రతినిధులతో ముచ్చటించారు, వారి ఉత్పత్తులను పరిశీలించారు.

ఇండియా పెవిలియన్‌లో, డిఫెన్స్ పిఎస్‌యులు, డిజైన్ హౌస్‌లు మరియు ఎంఎస్ఎంఇలు మరియు స్టార్ట్-అప్‌లతో సహా దేశంలోని పూర్తి రక్షణ పర్యావరణ వ్యవస్థ ద్వారా ప్రాతినిధ్యం వహించే వివిధ మాధ్యమాల ద్వారా 275 కంటే ఎక్కువ ప్రదర్శనలు ప్రదర్శించబడుతున్నాయి. సెంట్రల్ ఏరియాలోని ఎగ్జిబిట్‌లలో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్, కంబాట్ ఎయిర్ టీమింగ్ సిస్టమ్ మరియు ట్విన్-ఇంజిన్ డెక్-బేస్డ్ ఫైటర్ వంటి మార్క్యూ ప్లాట్‌ఫారమ్‌ల అద్భుతమైన ప్రదర్శన ఉన్నాయి.

తిఆఇచీ పెవిలియన్‌లో, ప్రముఖ ఆవిష్కర్తలు ఏరోస్పేస్, డెఫ్‌స్పేస్, ఏరో స్ట్రక్చర్స్, యాంటీ-డ్రోన్ సిస్టమ్‌లు, అటానమస్ సిస్టమ్స్, రోబోటిక్స్, కమ్యూనికేషన్, సైబర్‌సెక్యూరిటీ, అన్‌వీలెన్స్, పామ్‌మేన్డ్ ట్రావిలెన్స్, పామ్‌మేన్డ్ ట్రావిలెన్స్ మొదలైన అనేక రకాల అధునాతన డొమైన్‌లను విస్తరించి స్వదేశీ-అభివృద్ధి చేసిన ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ADITI (iDEX విత్ ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ యొక్క ఏసింగ్ డెవలప్‌మెంట్) స్కీమ్ విజేతలను హైలైట్ చేసే ప్రత్యేక విభాగాన్ని కూడా కలిగి ఉంది, క్లిష్టమైన మరియు సముచిత సాంకేతికతలలో వారి అద్భుతమైన పనులను ప్రదర్శిస్తుంది.

ఈ సందర్భంగా రక్షా మంత్రి మూడు ప్రచురణలను ఆవిష్కరించారు - iDEX రిపోర్ట్ 2024, తిఆఇచీ కాఫీ టేబుల్ బుక్ మరియు తిఆఇచీ ఫైనాన్స్ మాన్యువల్. తిఆఇచీ నివేదిక మరియు కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కర్తలు & వాటాదారుల సహకారాన్ని జరుపుకుంటూ రక్షణ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ యొక్క కీలక మైలురాళ్లను హైలైట్ చేస్తాయి. తిఆఇచీ ఫైనాన్స్ మాన్యువల్ ప్రాజెక్ట్‌ల వేగాన్ని పెంచడానికి మరియు iDEX విజేతల కోసం సులభంగా ఆవిష్కరణలు చేయడానికి ఇప్పటికే ఉన్న ఫైనాన్స్ విధానాలను సులభతరం చేస్తుంది.

కర్ణాటక పెవిలియన్ రాష్ట్రంలోని రక్షణ మరియు ఏరోస్పేస్ పరిశ్రమల నుండి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తోంది. ఈ ఆవిష్కరణలు రక్షణ మరియు ఏరోస్పేస్‌లో కర్ణాటక యొక్క బలమైన పర్యావరణ వ్యవస్థను హైలైట్ చేస్తాయి, దీనికి 2,000 iDEXల మద్దతు ఉంది. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శ్రీ డికె శివ కుమార్ పాల్గొన్నారు.

అక్రమ వలసదారులకు యూకే కొరడా.. పార్లమెంటులో కొత్త బిల్లు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ఇంటర్నెట్ డెస్క్: అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులను నియమించుకునే వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసల విభాగం అధికారులు ఏకంగా 5 వేల సార్లు రెయిడ్లు నిర్వహించారని పేర్కొంది. అక్రమ వలసదారులకు పని కల్పించే నెయిల్ బార్స్, షాపులు, వేప్ షాపులు, రెసారెంట్లు, కార్ వాష్ షాపుల్లో మెరుపు తనిఖీలు నిర్వహించి 4 వేల అరెస్టులు చేసినట్టు పేర్కొంది. కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే అధికంగా అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. ఈ కాలంలో మొత్తం 16 వేల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించినట్టు కూడా వెల్లడించింది. అక్రమ వలసదారులను సొంత దేశాలకు తరలిస్తున్న వీడియో ఒకటి విడుదల చేద్దామని యూకే ప్రభుత్వం భావిస్తుండగా అప్పుడే విమర్శలు మొదలయ్యాయి

మరోవైపు, అక్రమవలసలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరిని యూ హోమ్ ఆఫీస్ మినిస్టర్ ఆంజెలా ఈగల్ సమర్థించుకున్నారు. "నిబంధనలను గౌరవించి అమలు చేసే వ్యవస్థ బ్రిటన్‌లో ఉంది. నిబంధనల అమలు అందరికీ స్పష్టంగా కనిపించడం కూడా ముఖ్యమే.

యూకేపై ఆశలతో అక్రమంగా ఇక్కడకు వచ్చే వారి భవిత వ్యం ఏమిటో తెలిసేలా సందేశం పంపించాలి" అని ఆమె పేర్కొన్నారు.

బ్రిటన్‌లో నులువుగా బతుకుతెరువు లభిస్తుందన్న భావన అక్రమ వలసదారులను యూకేవైపు ఆకర్షిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో, అక్రమ వలసదారులకు ఉపాధి కల్పించే సంస్థలు, వ్యాపారాలను టార్గెట్ చేస్తోంది. గతేడాది ఇంగ్లిష్ ఛానల్ దాటి 38 వేల పైచిలుకు మంది బ్రిటన్‌లో ప్రవేశించారు. ఈ ప్రమాదకర ప్రయాణంలో మరో 70 మంది అసువులు బాసారు. అక్రమ వలసల వెనకున్న క్రిమినల్ గ్యాంగులు ప్రపంచ భద్రతకు ప్రమాదమని బ్రిటన్ ప్రధాని పేర్కొన్నారు. ఈ గ్యాంగులు ఉగ్రవాదులతో సమానమని వ్యాఖ్యానించారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసే బిల్లు సోమవారం పార్లమెంటు ముందుకు రానుంది. వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలను చేర్చారు. లేబర్ పార్టీకి సభలో ఉన్న మెజారిటీ రీత్యా ఈ బిల్లు సులభంగా పాసవుతుందని అక్కడి విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మ మానవ హక్కుల సంఘాలు మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉగ్రవాద చర్యల అడ్డుకట్టు వినియోగించే కఠిన నిబంధనలు ఇతర నేరాలపై ప్రయోగించడం విపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.

నేడు రక్షణ రంగం భారత ఆర్థిక వ్యవస్థ యొక్క గ్రోత్ ఇంజిన్‌ను శక్తివంతం చేస్తోంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ఏరో ఇండియా 2025, క్లిష్టమైన ఉ సరిహద్దు సాంకేతికతల సంగమం, పరస్పర గౌరవం, పరస్పర ఆసక్తి మరియు పరస్పర ప్రయోజనం ఆధారంగా సమాన ఆలోచనలు ఉన్న దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి వేదికను అందిస్తుంది, ఈ రోజు అనిశ్చితులను ఎదుర్కోవటానికి రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2025. ఏరో ఇండియా 2025 స్నేహపూర్వక దేశాలతో సహజీవన సంబంధాలను మరింత బలోపేతం చేస్తూనే, దేశ పారిశ్రామిక సామర్థ్యాన్ని మరియు సాంకేతిక పురోగతులను ప్రపంచానికి చాటిచెబుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాలు కలిసి పటిష్టంగా ఉండి మెరుగైన ప్రపంచ క్రమం కోసం కృషి చేస్తేనే శాశ్వత శాంతి నెలకొంటుందని ఆయన అన్నారు.

ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమల నాయకులు, వైమానిక దళ అధికారులు, శాస్త్రవేత్తలు, రక్షణ రంగ నిపుణులు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, ఇతర వాటాదారులు పాల్గొంటారని, ఈ సంగమం భారతదేశ భాగస్వాములందరికీ మరింత ప్రయోజనం చేకూరుస్తుందని రక్షా మంత్రి పేర్కొంది.

"మేము తరచుగా కొనుగోలు దారులు మరియు అమ్మకందారులుగా పరస్పరం వ్యవహరిస్తాము, ఇక్కడ మా సంబంధాలు లావాదేవీల స్థాయిలో ఉంటాయి. అయితే, మరొక స్థాయిలో, మేము కొనుగోలు దారు-అమ్మకందారుల సంబంధాన్ని దాటి పారిశ్రామిక సహకారం స్థాయికి మా భాగస్వామ్యాన్ని ఏర్పరుస్తాము. మాకు సారూప్య దేశాలతో సహ-ఉత్పత్తి మరియు సహ-అభివృద్ధి వంటి అనేక విజయవంతమైన ఉదాహరణలు ఉన్నాయి. మా విదేశీ స్నేహితులు ఉనికి మా భాగస్వాములు ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే మా దృక్పథాన్ని పంచుకుంటారనడానికి నిదర్శనం" అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

ప్రస్తుత ప్రపంచ అనిశ్చితి వాతావరణంలో, భారతదేశం శాంతి మరియు శ్రేయస్సును చూసే అటువంటి పెద్ద దేశంగా ఉందని రక్షా మంత్రి సూచించారు.

''భారతదేశం ఎప్పుడూ ఏ దేశంపైనా దాడి చేయలేదు లేదా గొప్ప శక్తి పోటీలో పాల్గొనలేదు. మేము ఎల్లప్పుడూ శాంతి మరియు స్థిరత్వం యొక్క న్యాయవాది.

ఇది మా ప్రాథమిక ఆదర్శాలలో భాగం, ''అని అతను చెప్పాడు. ప్రపంచ శాంతి, శ్రేయస్సు మరియు స్థిరత్వానికి భారతదేశంతో తమ సహకారం చాలా కీలకమని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా హాజరైన రక్షణ మంత్రులు, సీనియర్ అధికారులు మరియు విదేశీ ఒరిజినల్ పరికరాల తయారీ దారుల ప్రతినిధులకు చెప్పారు.

భారతదేశం పరివర్తన దశను దాటుతోందని, అభివృద్ధి చెందుతున్న దేశం నుండి అభివృద్ధి చెందిన దేశానికి వేగంగా పయనిస్తున్నదని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కి చెప్పారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వం రూపొందించిన సమష్టి, స్థిరమైన మరియు బాగా ఆలోచించిన రోడ్‌మ్యాప్ కారణంగా దేశంలో శక్తివంతమైన మరియు అభివృద్ధి చెందుతున్న రక్షణ పరిశ్రమ పర్యావరణ వ్యవస్థ ఏర్పడిందని ఆయన అన్నారు. అంతకుముందు జాతీయ ఆర్థిక వ్యవస్థలో భాగంగా చూడని రక్షణ పారిశ్రామిక రంగం నేడు మొత్తం ఆర్థిక వ్యవస్థతో పూర్తిగా కలిసిపోయిందని ఆయన నొక్కి చెప్పారు. ఈ రంగం ఇప్పుడు మోటారుగా మారిందని, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి ఇంజిన్‌ను శక్తివంతం చేస్తుందని ఆయన అన్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖకు 2025-26 కేంద్ర బడ్జెట్‌లో రూ. 6.81 లక్షల కోట్లు కేటాయించడం, అందులో మూలధన సముపార్జన కోసం రూ. 1.80 లక్షల కోట్లు కేటాయించడం ప్రభుత్వం రక్షణ రంగాన్ని అత్యంత ప్రాధాన్య రంగంగా పరిగణిస్తోందనడానికి నిదర్శనమని రక్షా మంత్రి పేర్కొన్నారు. భారతదేశ రక్షణ పారిశ్రామిక సముదాయం యొక్క సామర్థ్యాలను విస్తృతం చేయడానికి మరియు మరింతగా పెంచే లక్ష్యంతో గత బడ్జెట్ మాదిరిగానే, ఆధునీకరణ బడ్జెట్‌లో 75% దేశీయ వనరుల ద్వారా సేకరణకు కేటాయించబడిందని ఆయన తెలిపారు.

కౌంటర్ రైలు టిక్కెట్ల కంటే ఆన్‌లైన్ టిక్కెట్స్ ఎందుకు ఎక్కువ రేటు.. మంత్రి క్లారిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ఇండియాలో కౌంటర్ రైలు టిక్కెట్ల కంటే, ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్స్ ఖరీదైనవిగా ఉంటున్నాయని అనేక మంది ప్రయాణికులు అంటున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ అంశంపై ఓ ఎంపీ రాజ్యసభలో ప్రస్తావించగా, కేంద్ర రైల్వే శాఖ మంత్రి క్లారిటీ ఇచ్చారు.

దేశంలో రైల్వే టికెట్ బుకింగ్ ప్రక్రియ గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. గతంలో ప్రయాణికులు టికెట్లను కౌంటర్ వద్ద పోటీపడి నిలబడి, కొనుగోలు చేసేవారు. కానీ ప్రస్తుతం మాత్రం డిజిటల్ వ్యవస్థ పెరగడంతో ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్ ప్రక్రియ పూర్తిగా మారిపోయింది. అయితే ఈ కొత్త ఆన్‌లైన్ సౌకర్యం ద్వారా కౌంటర్ టిక్కెట్లతో పోల్చితే కొంచెం ఖరీదైనవిగా మారాయని, అనేక మంది ప్రయాణికులు అనుకుంటున్నారు.

కౌంటర్ ద్వారా టికెట్ తీసుకున్న ప్రయాణికులు, ఆన్‌లైన్ టిక్కెట్ల ఎక్కువ ధరలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల సంజయ్ రౌత్ (శివసేన) రాజ్యసభలో ప్రస్తావించారు.

యమునా శాపం తగిలింది.. అతిషితో ఎల్జీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ఎన్నికల్లో గెలిచినప్పుడు ఎవరూ కారణాలు వెతుక్కోరు. ఓటమి పాలైనప్పుడు మాత్రం అనేక కారణాలు తెరపైకి వస్తాయి. పదేళ్లకు పైగా అప్రతిహతంగా హస్తినను పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయింది. 'యమునా' నది శాపం వల్లే 'ఆప్' ఓటమి పాలైనట్లు ఢిల్లీ మాజీ సీఎం అతిషితో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అన్నట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సీఎం అతిషి తన రాజీనామాను సమర్పించేందుకు ఎల్జీని కలిశారు. ఈ సమయంలో ఎల్జీ అతిషితో మాట్లాడుతూ, యమునా నదిని శుభ్రపరచే ప్రాజెక్టును నిలిపివేయమని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాత ఇద్దరం కలిశామని, అప్పుడు యమునా శాపం గురించి ఆయనను హెచ్చరించారని, తన మాటను పెడచెవిన పెట్టారని అతిషితో సక్సేనా చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

యమునా నది శాపం గురించి కేజ్రీవాల్‌ను సక్సేనా హెచ్చరించినట్టు చెబుతున్న విషయం రెండేళ్ల క్రితం నాటిది. యమునా నది పునరుజ్జీవనానికి ఎల్జీ పర్యవేక్షణలో ఉన్నత స్థాయి కమిటీని 2023 జనవరిలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. ఇందుకు తొలుత ఆప్ ప్రభుత్వం సహకరించింది. యమునా నది ఆక్రమణల తొలగించడం,11 కిలోమీటర్ల మేర శుభ్రం చేయడ జరిగింది.

